RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 208 పేజీలు - 08 వెల - 02/- గురువారం 19 జూన్ 2025




## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

☛జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 18:** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్ధించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు.

మిగతావి 2లో



## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

☛జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

☛డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి

☛తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 18:** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి

మిగతావి 2లో

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

☛పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

☛కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ



**అక్షర వేదం/రాజన్న సిరిసిల్ల,జూన్18:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహనికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం

మిగతావి 2లో



## మావోలకు మరో ఎదురుదెబ్బ

☛రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి

☛మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

**అక్షర వేదం/రంపచోడవరం, జూన్ 18:** మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ

మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

●నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం

●పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

●ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్








## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

☛3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ ☛కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన




**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 18:** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న

మిగతావి 2లో

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

●గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్



**అక్షర వేదం/అమరావతి, జూన్ 18:** ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడుగని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ. 3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతు ందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం

మిగతావి 2లో

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్18:** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

## గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ

### - సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్18:** రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా–పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 18:** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి–బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం–బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)


చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, జడ్పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొన్నారు.

## ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 18:** మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలానగర్ లేఅవుట్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. పైసా పైసా జమచేసి పిల్లల భవిష్యత్ కోసం ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనే వ్యక్తి కబ్జాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటిస్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో ఇరువర్గాలతో భేటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు

- ఎసిబికి లేఖ ద్వారా కెటిఆర్ స్పష్టీకరణ



**అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 18:** సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై ఏసీబీ నోటీసుకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ చర్యను అంగీకరించేది లేదని తెలిపినట్లు సమాచారం. ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. ఏసీబీ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చించారు. అనిశా అధికారులు ఆదేశించినట్లుగా మొబైల్ ఫోన్‌ను, ల్యాప్‌టాప్‌ను వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదులు కేటీఆర్‌కు చెప్పినట్టు సమాచారం.

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎలాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷–లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

(మొదటి పేజీ తరువాయి)

కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్– కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

- హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 18:** హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



## తల్లి అక్క ప్రియుడితో కలిసి తండ్రిని చంపిన ఘటన

**అక్షర వేదం/మరిపెడ:** తల్లి అక్క ప్రియుడితో కలిసి తండ్రిని చంపిన ఘటన జెండాలతండా చోటుచేసుకుంది పోలీసుల ప్రకారం తండకు చెందిన కిషన్ (48) చిన్న కూతురు ప్రేమ పెళ్లికూ తండ్రి అంగీకరించలేదు. దీంతో అక్క తల్లి ప్రియుడుతో కలిసి తండ్రి కాళ్లు. చేతులను తాళ్లతో కట్టిసి తివరారగ కొట్టడం తో కిషన్ కోమలోకి వెళ్ళిపోయాడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు

## పరిశుభ్రత పచ్చదనం గాంధీజీ నేర్పిన మార్గం

**- కాంగ్రెస్ యూత్ నాయకులు మహమ్మద్ షాకీర్**



**అక్షర వేదం/రాయికల్ జూన్ 18:** రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రాహం వెనక హైమాక్స్ లైట్ ప్రగణం మధ్యలో రాగి మొక్క పెరగడంతో మిగతా పని రాని గడ్డి పెరిగి మహాత్ముని చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో స్పందించిన యువజన నాయకులు మహమ్మద్ షాకీర్ తన మిత్ర బృదంతో కలసి గాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు సిమెంట్ ఇసుక కంకర కలపి స్లాబ్ వేసి అక్కడ పెరిగిన అత్యంత ఔషధ గుణాలు కలిగిన రాగి మొక్కను భాద్యత తో మాదిగ కుంట పరిసర లలో నాటారు ఇట్టి సందర్భంగా మహాత్మ గాంధీజీ చెప్పిన సూత్రాలను పాటించి విగ్రహ పరిసరాలను శుభ్రం చేశామని అన్నారు ఈ కార్యక్రమమంలో ఆయనతో పాటు ఇర్ఫాన్ రాకేష్ నాయక్ తదిరులు పాల్గోన్నారు

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్‌కు సన్మానం



**అక్షర వేదం/రాయికల్ జూన్ 18:** రాయికల్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక హెల్త్ సెంటర్ ల్యాప్ టెక్నీషియన్ సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టుపక్కల 24 గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ఇప్పటివరకు సుమారుగా 8000లకు పైగా డయాబెటిక్ పరీక్షలుచేసారని చెప్పారు. ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ను పలువురు అభినందించారు

## మెట్‌పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** వర్షాకాలం ప్రారంభమవుతున్న దృ ష్ట్యా పలు సమస్యలను ఎమ్మెల్యే గారు మున్సిపల్ అధికారుల దృష్టి కి తీసుకురావడం జరిగింది వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారు లను కోరారు.వెంపేట రోడ్ బ్రీడ్జి కింద వర్షం కురిస్తే నీళ్లు ఆగడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బది అవు తుందని దానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొన్ని వా ర్డులలో డ్రైనేజీ సమస్యలు ఉండ టం వలన నీరు నిలువగా ఉంటుం దని వెంటనే వాటిని తియించాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ మోహన్,డి, ఈ నాగేశ్వరరావు రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ ప్రభుత్వ సంకల్ప కార్యక్రమంలో బీజేపీ రచ్చబండ



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 18:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మోడీ ప్రభుత్వం,సంకల్ప సహకారం కార్యక్రమంలో,భాగంగా గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం,చాగదోన గ్రామంలో బిజెపి రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కేంద్రంలో పార్టీ భాగంగా,ఓ.బి.సి మండల అధ్యక్షుడు మొద్దు సంజీవ నాయుడు బిజెపి మండల అధ్యక్షుడు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సురేష్ ల,ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం కార్యక్రమంలో,ముఖ్య అతిథులుగా విచ్చేసిన జోగులంబ గద్వాల జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మరియు గట్టు మండల బిజెపి అధ్యక్షులు,గూడూరు నాగరాజు హాజరయ్యారు.మోడీ ప్రభుత్వం 11,సంవత్సరాల పరిధిలో అనేక చారిత్రాక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.అందులో భాగంగానే ఆర్టికల్ 370,రద్దు అలాగే భవ్యమైన రామమందిరం నిర్మించడం జరిగింది. త్రిబుల్ తలక్ రద్దు,జాతీయ రహదారులు మేకిన్ ఇండియా,మెడిన్ ఇండియా ప్రధాన మంత్రి అవజ్యోజన,స్థానిక సంస్థలకు నేరుగా భారీగా నిధులు స్వచ్ఛభారత్ రక్షణరంగం పటిష్టం. ఎస్సీ,వర్గీకరణ ఉచితరేషన్ ఆయుష్మాన్ భారత్ పాకిస్తాన్ యుద్ధం ఆపరేషన్ సింధూర్,విశ్వకర్మ యోజన,స్వదేశీ వస్తువులు వాడకం,నుండి యూపీఐ సేవలు,అవినీతి లేని ప్రభుత్వం ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉన్నాం.దేశ భద్రత డిజిటల్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయి,అని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు,వీర శేఖర్ గౌడ్ ఓబీసీ ప్రధాన కార్యదర్శులు మాచర్ల వెంకటేష్,గొర్లఖాన్దొడ్డి సోమన్న,మండల ఉపాధ్యక్షులు చిన్నోనిపల్లి నరసింహులు గౌడ్,మండల కోశాధికారి మిట్టదొడ్డి నాగరాజు శెట్టి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు బేడీల ఘటన సర్కార్ సీరియస్

**● విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై సస్పెండ్ వేటు**




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 18:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం,పెద్ద ధన్వాడ రైతులకు సంకెళ్ళు వేసిన ఘటనపై,సర్కార్ సీరియస్ అయింది. రైతులకు సంకెళ్ళు వేసి కోర్టుకు తీసుకు వెళ్లడంపై ముగ్గురు పోలీసులను సస్పెండ్,పోలీస్ సస్పెన్షన్ చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా,ఆందోళన చేసిన రైతులను నేడు పోలీసులు సంకెళ్లతో మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తీసుకు వెళ్లారు.ఈ ఘటనపై రాజకీయ విమర్శలు రావడంతో తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించి. రాజోలి సబ్ ఇన్‌స్పెక్టర్,ఎస్ఐ రాజేష్ కుమార్‌తో సహా ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఏ,ఎస్ఐలు రామకృష్ణ శ్రీనివాస్‌ల,పై,సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది.రైతుల చేతులకు బేడీలు వేయడం అమానవీయ చర్యగా,రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ప్రభుత్వం భావించింది ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ,టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## 20న టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ

**● విజయవంతం చేయాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి**




**అక్షర వేదం/మంచిర్యాల, జూన్ 18:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఈనెల 20వ తేదీన నస్పూర్ లోని ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో-కన్వీనర్లు కె.వెంకటస్వామి, సత్యగౌడ్ లు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ మహాసభకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఫెడరేషన్ రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. జిల్లాలో సంఘం నిర్మాణం, సభ్యత్వం, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై ఈ సందర్భంగా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిచనున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో విరివిగా సభ్యత నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న విలేకరులు స్వచ్ఛందంగా సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ మహాసభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని పాత్రికేయ మిత్రులను మహాసభకు సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు భాస్కర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామం లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పనులు బుధ వారం పనులు పరిశీలన చేయడం జరిగింది.పనుల పరిశీలన కోసం ఇందిరమ్మ ఇండ్ల పనులను పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరిశీ లించడం జరిగింది .

## పొగాకు బేళ్లను సందర్శించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 18:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మిట్టదొడ్డి,చాగదోన,ముచ్చోనిపల్లి తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు,80 మంది రైతుల 1000,1100,ల పొగాకు బేళ్లను గత,2 నెలల నుంచి కంపెనీ వారు కొనక పోవడంతో,రైతుల ద్వారా వెంటనే విషయం తెలుసుకొని మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు సందర్శించారు.అక్కడే కంపెనీ యజమాని సునీల్,తో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్లు కొనుగోలు చేయాలని సూచించారు వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీ సూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పొగాకు పంట ను,గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు కంపెనీలు, వ్యాపారులు,దళారులు,అంతా కలిసి రైతుల,ను నిండా ముంచేస్తున్నారు,అని మండిపడ్డారు.10-15 రోజుల్లో పొగాకు బేళ్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున కంపెనీ ఎదుట నిరసన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజు నాయుడు, మద్దిలేటి, రాజు నల్లగట్టు రాముడు,ఈరన్న, ఉరుకుంద, నరసింహులు, గోవిందు, వినోద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పాలనతో దేశం దిన దినాభివృద్ధి



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 18:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం,బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో,అయిజ మండల కేంద్రంలో సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహులు మాట్లాడుతూ.నేడు దేశం దిన దినాఅభివృద్ధి జరుగుతుందంటే అందుకు ప్రధాన కారణం మన,దేశ ప్రధాని.నరేంద్ర మోడీ,మంచి పాలన అందిస్తుండడం వల్ల దేశం దిన దినాభివృద్ధి జరుగుతుంది,అని కొనియాడారు.అందులో భాగంగా ఈ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75,సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఈ భారత దేశంలో 18 వేల గ్రామాల,కు విద్యుత్తు సౌకర్యం లేక చీకటిలో అంధకారంలో ఉన్నటువంటి గ్రామాలకు 2014,లో మొట్ట మొదటి సారిగా ప్రధానమంత్రి అయిన ఆరు నెలల,లోపే ఆ,18 వేల గ్రామాలకు,విద్యుత్ కలెక్షన్ మారుమూల ప్రాంతాలకు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ,అని వ్యక్తం చేశారు.అదే విధంగా ఎన్నో శతాబ్దాలకు సంబంధించినటువంటి రామ మందిరం నిర్మాణం,370 ఆర్టికల్,త్రిబుల్ తలాక్,మరియు ప్రతి గ్రామానికి,సి.సి.రోడ్లు ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచులకు నేరుగా బడ్జెట్ వేసిన ఘనత నరేంద్ర మోడీ అని అన్నారు.అదే విధంగా ప్రపంచంలోనే అతి భయంకరమైన వ్యాధి కరోనా సమయంలో కూడా,ప్రపంచానికి వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత,మన భారతదేశానిది,నేడు ప్రతి పేద బిడ్డ వర్షాకాలంలో ఇబ్బంది కలగ కూడదని మూడు మాసాలకు సరిపోయే సన్నబియ్యం,ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. ఇలా ఎన్నో చెప్పుకుంటూ పోతే గత 60,ఏళ్లలో అభివృద్ధి జరగని భారతదేశం,నేడు ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు దీటుగా మన భారతదేశం,దిన దినాభివృద్ధి జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గిడ్డన్న, వెంకటాపురం మహేష్,సిందనూరు గోపాల్,టి.నరసింహులు,వెంకటేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## హామీలను అమలు చేయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**● బూత్ స్థాయి సమావేశలో బి.ఎస్ పి.జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

**అక్షర వేదం/ఇటిక్యాల/గద్వాల జూన్ 18:** గద్వాల నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని శనగపల్లి గ్రామంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు.మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.పూలే,అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు.మహనీయులు కలలు గన్న ఆశలు,ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్.బీఆర్ అంబేద్కర్,ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీ రామ్ వరకు,చరిత్రను బోదించాలని సూచించారు.కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని,4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని,ఈ సందర్బంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు.మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను,కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్ధనాలతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గౌడ్,బోయ ఈశ్వర్,ఆంజనేయులు,నవీన్ కుమార్ ఇటిక్యాల శివన్న,తదితరులు పాల్గొనడం జరిగింది.



## మంచిర్యాలలో సిపిఐ మహాసభలను
# జయప్రదం చేయండి

- ఈనెల 21, 22న జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



**అక్షర వేదం/చెన్నూరు జూన్ 18:** ఈరోజు చెన్నూరు మండల ఎనిమిదవ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ పుట్టిన నాడె దున్నే వారికి భూమి కావాలని నినాదం ఇవ్వడం జరిగింది నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పేద ప్రజల కొరకు ఎన్నో హక్కులు సాధించిన పార్టీ సిపిఐ పార్టీ ఈనెల 21, 22న మంచిర్యాల పట్టణంలో జరుగు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారుఅనంతరం చెన్నూరు మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది కౌన్సిల్ 21 కార్యవర్గం 11 మంది తోని మండల పట్టణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి ,నెన్నెల సమ్మయ్య సహాయ కార్యదర్శి బడికెల మదనయ్య కోశాధికారి సూత్రం నారాయణపట్టణ కార్యదర్శి సుంకరి చందుప్రచార కార్యద ర్శులు నెన్నెల రంజిత్, ఉల్లెందుల కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శి రామడు గు లక్ష్మణ్ ఈరోజు చెన్నూరు మండల ఎనిమిదవ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ పుట్టిన నాడె దున్నే వారికి భూమి కావాలని నినాదం ఇవ్వడం జరిగింది. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పేద ప్రజల కొరకు ఎన్నో హక్కులు సాధించిన పార్టీ సిపిఐ పార్టీ ఈనెల 21, 22న మంచిర్యాల పట్టణంలో జరుగు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.అనంతరం చెన్నూరు మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. కౌన్సిల్ 21 కార్యవర్గం 11 మంది తోని మండల పట్టణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, సహాయ కార్యదర్శి బడికెల మదనయ్య, కోశాధికారి సూత్రం నారాయణ,పట్టణ కార్యదర్శి సుంకరి చందు, ప్రచార కార్యదర్శులు నెన్నెల రంజిత్, ఉల్లెందుల కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## బిసి రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే
# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**అక్షర వేదం/జగిత్యాల జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ రక్షణ చర్యలపై పంపిన 42 శాతం ఓ బి సి రి జర్వేషన్ చట్టం తక్ష ణ అమలుపై అవ సరమైన యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ తో ఈ మహా దీక్ష చేపట్టా మని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నా రాయణ తెలిపారు.స్థానిక సంస్థల ఎ న్నికలు విద్య ఉపాధి రంగాలలో ఈ రి జర్వేషన్లు అమలుపై కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ కార్యా చరణ చేపట్టాలని లేకుంటే ఈ దీక్ష లు రాష్ట్రవ్యాప్త దీక్షలుగా ఆమ రణ నిరాహార దీక్షలుగా చేపట్టవలసి వ స్తుందని ఆయన హెచ్చరించారు. రా ష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రం పై ఒ త్తిడికై తధానుగున చర్యలు అఖిలపక్షల ద్వారా ఒత్తిడి ఉద్యమ కార్యాచరణ మ రియు తమిళనాడు యొక్క న్యాయ పో రాటానికి చిత్తశుద్ధి చర్యలు చేపట్టాలని ఆయ న డిమాండ్ చేశారు.ఇందుకై రా ష్ట్రంలో బిజెపి మంత్రులను ప్రజా ప్రతి నిధులను నిజాయితీతో కూడిన ఒత్తిడి చర్యలు తీసుకోవాలని సూచించారు.రా ష్ట్ర ప్రభుత్వం తమ హామీల అమలుకై జీ వో ఇచ్చి స్థానిక ఎన్నికలకు పోదామని ప్ర యత్నించిన రిజర్వేషన్ల పెంపు లేకుండా పాత పద్ధతిలో ఎన్నికలకు పోదామని ప్ర యత్నించిన ఈ రాష్ట్రం రావణకాష్టంగా మారుతుందని హె చ్చరించారు.1986 లో నాటి




ఎన్టీఆర్ ప్రభుత్వం జీవో ద్వారా 44 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎ న్నికలకు విద్యా ఉద్యోగ రంగాలలో ఇ చ్చిన కోర్టులు కొట్టివేసిన ఉద్దంతా ని ఆయన గుర్తు చేశారు.కాబట్టి రాష్ట్ర ప్ర భుత్వం పూర్తి న్యాయబద్ధ తతో కూడిన తమిళనాడు కూడిన ఈడబ్ల్యూఎస్ రి జర్వేషన్ల అమలు తరహాలు చట్టం చే యించి రాజా మార్గంలో తమ నిజాయి తీని మీరు చూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బిసి రిజర్వేషన్ ల కు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి లేదంటే బీ సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని చేపడతాం. తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ,జీవో జారీ చేశాకే స్థానిక ఎన్ని కలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు.బీసీ రి జర్వేషన్ బిల్లును కేం ద్ర ప్రభుత్వం పై నె ట్టేసి,బీసీలకు మొండి 'చేయి 'చూపించి, స్థానిక ఎ న్నికలు నిర్వహించాలని కాంగ్రె స్ ప్రభుత్వం సరికాదని పేర్కొన్నారు. వెం టనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి బీ సీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప జేసి,ఈ బిల్లుకు చ ట్టబద్ధత కల్పి స్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయా లని ఆయన వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కో సం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురా వాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి , చట్టబద్ధత కల్పించే విధంగా చర్య లు చేపట్టాలని కోరారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల ల క్ష్మీనారాయణ, బి.సి యువ జన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్ర టరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సం ఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యా యవాది),జిల్లా కార్యనిర్వాహక కా ర్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్య క్షుడు దం డుగుల యూత్ కో–ఆ ర్డినేటర్ హృషి కేష్, బిసి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడిని
## తక్షణమే అరికట్టాలి

- పిఐఎల్ ద్వారా న్యాయపోరాటానికి సిద్ధం మహమ్మద్ ముజాహిద్ సమాజ్ వాదీ పార్టీ



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి అడ్డు కట్ట వేసే అవ సరం ఉందని సమా జ్‌వాది పార్టీ తెలం గాణ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ము జాహిద్ అన్నారు.త్వరలో కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పి ఐ ఎల్) దాఖలు చేస్తామని ప్రకటించారు.తెలంగాణ రా ష్ట్రంలోని కోరుట్ల ప్రాంతంలో అనేక ప్రై వేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి పేద ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ముజాహిద్ ఆరో పించారు.భారత రాజ్యాంగంలోని రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం,ప్రతి ప్రై వేట్ పాఠశాల 25శాతం సీట్లను పేద వి ద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా, తెలంగాణలో ఒక్క స్కూల్ కూడా ఈ నిబంధనను పూర్తిగా పాటించడం లేదని విమర్శించారు.ఇది న్యాయానికి, రా జ్యాంగానికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని ఆయన అన్నారు.లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడ మే కాకుండా, పుస్త కాలు, యూనిఫామ్ లు స్కూల్‌కు చెందిన మోనోపోలీ షాపు ల ద్వారా నే అధిక ధరలకు అమ్ముతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డెవలప్ మెంట్ ఫీజు,యాక్టివిటీ ఫీజు, స్మార్ట్ క్లాస్ ఫీజు, పేరిట నేరుగా డబ్బు దోచుకుంటు న్నాయి.పాఠశాలలలో తాగునీటి సదు పాయం, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేవు. వి ద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధం గా పాఠశాలలు పనిచేస్తున్నాయి. అని ముజాహిద్ పేర్కొన్నారు.అలాగే తాగునీరు,ఫైర్ సేఫ్టీ, ప్లేగ్రౌం డ్ లేని పాఠ శాలలకు అనుమతు లు రద్దు చేయాలి రైట్ టు ఎడ్యుకే షన్ (ఆర్ టి ఈ) చట్టం అమలు చే యని పాఠశాలలపై కఠిన చ ర్యలు తీసుకోవాలి అనుమతులు రద్దు చేయాలి.విద్య వ్యాపారం కాదు, అది పౌరహక్కు. విద్యా మాఫియా కు అంతం చెప్పే వరకు సమాజ్ వాది పార్టీ పోరా టం కొనసాగిస్తుంది. త్వరలో కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ దాఖలు చేయ బోతున్నాంఅని మొహమ్మద్ ముజాహిద్ స్పష్టం చేశారు.

## ఔట్ డోర్ అడ్వర్టైజింగ్‌పై సమగ్ర
## ప్రకటనల విధానం ప్రకటించాలి

- డిమాండ్ చేసిన ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 18 (అక్షర వేదం) :** ప్రస్తుత పరిస్థితుల్లో ఔట్ డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారించి, తెలంగాణలో సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలని ఔట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (అడ్వర్టైజింగ్ పరిశ్రమ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుదవారం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమకు సమగ్ర ప్రకటనల విధానం కావాలని, అన్ని రకాల ఏజెన్సీలను సమానంగా పరిగణించేలా పాలసీ ఉండాలని కోరారు. హోర్డింగ్ ల పరిమాణం, ఎత్తుపై పరిమితులు, జనాభా వారీగా పన్ను వసూలు, అన్ని టెండర్లు పారదర్శకతతో బహిర్గతంగా ఉండాలని కోరారు. 5 ఏళ్ల కాలానికి అనుమతులు ఇవ్వాలన్నారు. ఏజెన్సీలకు వ్యాపార రుణాలు అందించాలని కోరారు. అన్ని ఏజెన్సీలకు సమాన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డుల ప్రకారం మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయని, ఈ హోర్డింగ్ లపై ప్రకటనల ద్వారా జీహెచ్ఎంసీకి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేదన్నారు. ప్రకటనల పన్నులు




కాకుండా, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు తమ వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్ ఏర్పాటుకు ప్రోపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేదన్నారు. 2005 తర్వాత జీహెచ్ఎంసీ పరిధులు విస్తరించాయని, కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదన్నారు. జీహెచ్ఎంసీ(ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చిఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10 వేల హోర్డింగ్ లు అందుబాటులో ఉండేవన్నారు. వీటిద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటనల పన్ను ఆదాయం సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రాబడి ఉండేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 2020కి ముందు రిజిస్టర్ అయిన అడ్వర్టైజింగ్ ఏజన్సీల సంఖ్య 209గా ఉండగా, రిజిస్టర్ కాని ఏజెన్సీలు 200 వరకు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 20న జీవో నంబర్ 68 తీసుకు రావడంతో జీహెచ్ఎంసీ పరిధుల్లోని అన్ని హోర్డింగ్లను తొలగించారన్నారు. ఫలితంగా హోర్డింగ్ ప్రకటన ఆదాయం సున్నాకు పడిపోయిందన్నారు. పర్యావసానంగా 209 రిజిస్టర్డ్, 200 రిజిస్టర్డ్ కాని ఏజెన్సీలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఏజెన్సీలు దివాలా తీయాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జీవో నెం.68 జారీ చేసిన తర్వాత, హోర్డింగ్స్ మినహా ఇతర మాధ్యమాల ద్వారా జీహెచ్ఎంసీ సుమారుగా రూ.8–10 కోట్ల(బస్ షెల్టర్లు, మెట్రో మీడియా, పాదాచార వంతెనలు(ఫోబ్స్), గొడుగులు) ఆదాయం మాత్రమే పొందిందన్నారు. అయితే, కొన్ని చట్టపరమైన సమస్యల కారణంగా ఈ రాబడిని కూడా జీహెచ్ఎంసీ ప్రస్తుతం కోల్పోతోందని వారు తెలిపారు.

## మినిస్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన
## ఎంఎల్ఏ గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర వేదం/చెన్నూరు జూన్ 18:** తెలంగాణా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మినిస్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నాగరాజు గారు,చెన్నూరు నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



## హద్దు మీరితే చర్యలు తప్పవు: సీఐ హెచ్చరిక

- లెనిన్ నగర్‌లో కమ్యూనిటీ అవగాహన

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్18:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లెనిన్ నగర్ లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనిటీ అవగాహన కల్పించారు. ఏర్పాటుచేసి గంజాయి మత్తు పదార్థాల అలవాట్లు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల అప్రమత్తత, వాహనాల ధ్రువీకరణ పత్రాలు, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై ప్రజలకు వివరించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా, ఏదైనా నేరం జరగకుండా ముందస్తుగా సమాచారం అందించిన, ప్రజల రక్షణ కు తమ వంతు సహకారం అందించిన వారికి పోలీసులు ఎల్లప్పు డూ సహాయంగా అందుబాటులో ఉంటుంది అని సీఐ హామీ ఇచ్చారు.



## అతిసారంపై తల్లులకు అవగాహన కార్యక్రమం

**అక్షరవేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 18:** బుధవారం స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అతిసార వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, పిల్లలకు సరియైన శుభ్రత ను పాటించడం వంటివి, మలవిసర్జన తదుపరి ఆహారం తీసుకోవడానికి ముందు ఇంటిలోని పెంపుడు జంతువులను ముట్టినప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవడం ముఖ్యమని తెలిపారు.అతిసార లక్షణాలు కనబడిన పక్షంలో తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ తో పాటు జింక్ మాత్రలను వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంల లో క్షేత్ర స్థాయి హెల్త్ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు సూచనలు అందజేస్తారని జిల్లా ప్రజలు సహకరించి ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, యం పి యాచ్ ఈ ఓ శ్రీనివాస్, సీసీ అనిల్ కుమార్, రాజేందర్, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** కళ్యాణ లక్ష్మి,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎ మ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 10,712, 412 ఒక కోటి ఏడు లక్షల పన్నెండు వేళ నా లుగు వందల పన్నెండు రూపాయ ల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కలతో పాటు కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన 1,054,000 పది లక్షల యాబై నాలుగు వేళ రూ.ల విలువగల 37 సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను లబ్ధిదా రులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

## లంచం అడుగుతున్నారా.. ఫోన్ చేయండి



**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 18:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నగదు ఆశిస్తే 1064 టోల్ ఫ్రీ, 9440446106 నంబర్ను సంప్రదించాలని ఏసీబీ డీ ఎస్ పి విజయ్ కుమార్ సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, లంచాల కోసం ఎవరైనా వేధిస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఇటీవల కరీంనగర్, ఎల్లారెడ్డిపేట, రాయికల్లో ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న విషయం తెలిసిందే.

## ఎంపియు పాఠశాలలో అక్షరాభ్యాసం



**అక్షర వేదం/జైపూర్ జూన్ 18:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామ పంచాయతీలోని ఎం పి యు పి స్ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసిన ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజల్లు , గోదారి సాయి కృష్ణ నేత , ఇప్పలపెల్లి బాపు, జేంగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శాంతన్న పార్తివ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్

**అక్షర వేదం/వనపర్తి జూన్ 18:** వనపర్తి మండలం శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ ఉమ్మల్ల శాంతన్న మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి శాంతన్న పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.తదుపరీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటి పెద్దను కోల్పోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,కోళ్ల వెంకటేష్,భాస్కర్,సురేష్,రాంజీ నాయక్లు పాల్గొన్నారు.



## స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా మహేష్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** మెట్ పల్లి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా వంగల మహేష్ ఎన్ని కయ్యారు.పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్ష,కార్యవర్గం రెండు సంవత్స రాల కాలపరిమితికి పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎన్నికలు నిర్వహించి,కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారు లు తెలిపారు.అధ్యక్షుడు వంగల మహేష్ తో పాటు ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్,ప్రధాన కార్యదర్శి తో గిటి విద్యాసాగర్,సహాయ కార్యద ర్శి కలికోట లక్ష్మణ్ లు ఎన్నికైనట్లు కోశాధికారిగా మాల్యాల శేఖర్ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మహేష్ మా ట్లాడుతూ స్వర్ణకార సంఘం అభి వృద్ధికి అందరి సహకారంతో ముం దుకెళ్తానని,తన ఎన్నికకు సహక రించిన స్వర్ణకార సంఘం సభ్యుల కు కృతజ్ఞతలు తెలియజేసారు. శు క్రవారం రోజున ప్రమాణ స్వీకార కా ర్యక్రమం ఉంటుందని దీనికి ము ఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ,ముఖ్య ని యోజకవర్గ నాయకులు పాల్గొంటా రని అన్నారు. నూతనంగా ఎన్నికై న కార్యవర్గాన్ని సంఘ కుల బంధు వులు అభినందించారు

## ఇన్చార్జులను కలిసిన కాంగ్రెస్ నాయకులు





**అక్షర వేదం/కోరుట్ల జూన్ 18:** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆ దేశాల మేరకు కోరుట్ల పట్టణంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నా యకుల దరఖాస్తుల స్వీకరణ కా ర్యక్రమానికి వచ్చిన ఇన్చార్జులు ఏ ఐసిసి ఓబిసి సేల్ కన్వీనర్,పీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వా మి ని మరియు టిపీసీసీ రాష్ట్ర కా ర్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ లను కలిసిన కాంగ్రెస్ నాయకులు అనంతరం కూన గోవర్ధన్ మాట్లా డుతూ పట్టణ,బ్లాక్,మండలాల కాంగ్రెస్ అధ్యక్ష పదవులను కాం గ్రెస్ పార్టీ కోసం 10 ఏళ్లు కష్టపడ్డ వారికి పదవులను ఇవ్వాలని కో రారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మ న్ కూన గోవర్ధన్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతు బ్బుదిన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సే వాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మల్లాపూర్ మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము ల చిన్నారెడ్డి,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రజి, కో రుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు కుంటాల వికాస్, మా జీ ఉప సర్పంచ్లు ఎండీ రహీం,సల్ల సునీల్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,మిట్టపల్లి మహే ష్,గోపిడి నరేశ్,బైండ్ల శ్రీకాంత్, ఎ ట్టెం మల్లేశ్,కజీర్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు యూత్, కాం గ్రెస్ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**అక్షర వేదం/ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 18:** ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే,యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఏనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాద్యాయురాలు ఎ.అజిత పదవీ విరమణ మహోత్సవం మహబూబ్ నగర్ పట్టణంలోని జే.జే.ఆర్.ఫంక్షన్ హాలులో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయురాలు, అజిత,కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాలపాటు అజిత, ఉపాధ్యాయ వృత్తిలో పని చేసి,ఆ వృత్తికే వన్నె తెచ్చారని ఆయన కొనియాడారు. బాల,బాలికలను భావి పౌరులుగా,తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత సమాజంలో టీచర్ల పైన మాత్రమే ఉంటుందన్నారు.అందుకే ఉపాధ్యాయ వృత్తి మనసా,వాచా,కర్మణా చాలా పవిత్రమైనది,అని అన్నారు.కాంపిటీటివ్ ఎగ్జామ్ లో రాణించాలంటే సోషల్ స్టడీస్ సబ్జెక్టు పాత్ర చాలా కీలకమని అలాంటి సబ్జెక్ట్ ను,వారు ఎంచుకుని ఎంతోమంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే అవకాశం వారికి లభించడం అదృష్టం అని అన్నారు.అజిత,శేష జీవితం ఆయురా రోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో,టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి,సిఎంఓ బాలు యాదవ్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణ కుమారి, రఘురామిరెడ్డి,వామన్ కుమార్, శ్రీనివాసులు,ఎం.కిరణ్,శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందు నిధులు విడుదల చేయాలి



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 18 :** బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రనీకి వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబును కలసి, మంథని నియోజక వర్గానికి చెందిన 1100 మంది రెండవ విడత దళిత బందు నిధులను వెంటనే విడుదల చేయాలని, భూపాలపల్లి జిల్లా దళిత బంధు సాధన సమితి ప్రధాన కార్య దర్శి పులి రామన్న రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ మంత్రి రాజబాపు జిల్లా సలహా దారు పులిగంటీ నర్సయ్య, జిల్లా ఆర్గనైజర్ చాకినారపు చందు, జిల్లా నాయకుడు పులిగంటి మల్లేష్, మహాదేవపూర్ సభ్యులు పేట అంకయ్య, తది తరులు మంత్రులను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ వినతి పత్రానికి సానుకూలంగా స్పందిస్తూ మంత్రులు, మీ యొక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ అకౌంట్లో ఉన్న నిధుల ఫ్రీజింగ్ ను ఎత్తి వేసి, అతి త్వరలో మీ దళిత బంధు నిధులను విడుదల చేసి, మీకు యూనిట్లను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**అక్షర వేదం/వనపర్తి ప్రతినిధి జూన్ 18:** వనపర్తి మండలం మెంటే పల్లె గ్రామంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంటే పల్లె రాములు,ధర్మారెడ్డి రాఘవరెడ్డి,రాజమూరి రాజు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాని,కి ముఖ్య అతిథిగా విగ్రహ దాత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి విశిష్ట అతిథిగా వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్.జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.విగ్రహానికి చిన్నారెడ్డి గజమాల వేసి నివాళులర్పించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంటరానితన నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.మెంటే పల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి 2018లో నేను విగ్రహం,ఇప్పిస్తే నేడు ఆవిష్కరణకు జీవం పోసుకున్నదని అన్నారు.అంబేద్కర్ ఎంతో శ్రమించి కష్టపడి ప్రపంచంలోనే ఉన్నత స్థానాలకు ఎదిగారని,నేటి విద్యార్థులు,నేను ఎందుకు చదువుకోవద్దు,శ్రద్ధతో చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహాన్ని స్కూల్ ముందు పెట్టుకోవడం జరిగిందని అన్నారు.అంబేద్కర్ అతని తల్లికి 14వ సంతానం అయినా చదువుకోవాలని లక్ష్యంతో ప్రపంచానికి మేధావిగా ఎదిగారని అన్నారు.నేటి సమాజంలో ఇద్దరు పిల్లలు ఉన్నా ఉన్నతంగా చదివించుకోవాలనే ఆలోచన తల్లిదండ్రులకు లేకుండా పోవడం బాధాకరమని అన్నారు.అంబేద్కర్ చదువులో మంచి ప్రతిభ గల విద్యార్థి కాబట్టి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఇచ్చి చదివించింది.లండన్ లో,గల లైబ్రరీలో అన్ని పుస్తకాలు చదివిన ముగ్గురు వ్యక్తులలో,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని అన్నారు.అంబేద్కర్ చదువుకొని భారతదేశానికి తిరిగి వచ్చిన సమయంలో భారతదేశ అక్షరాస్య శాతం12,శాతంగా ఉండేది కానీ నేడు అక్షరాస్యత శాతం 75%,పైగా పెరిగిందని ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు.ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో భారత దేశంలో అత్యధికంగా దళితులకు ఎక్కువ సంఖ్యలో ఇండ్లు నిర్మించి వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందని అన్నారు. ఆనాడు దళితులు సాగుచేసిన భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,కి మాదిగ జాతి అంటే చాలా ఇష్టం అని వారిని ఎక్కువగా అభిమానిస్తారని తెలిపారు.భారత దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా ఎస్సీ కుల గణన చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు దళిత ఎమ్మెల్యేల,ను రాష్ట్ర ప్రభుత్వంలో నలుగురిని రాష్ట్ర మంత్రులుగా,ఒక స్పీకర్,గా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి,దక్కుతుందని అని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ప్రజలను చైతన్య పరుస్తూ రాజ్యాంగ విలువలను తెలియజేసే విధంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రలో,రాజ్యాంగాన్ని పరిరక్షించే విధంగా రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందనే సంకేతాన్ని ప్రజలకు ఇచ్చారని తెలిపారు.ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి,డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో కుల,మత,సామాజిక ఆర్థిక,అంశాలను రూపు మాపడానికి అంబేద్కర్ కృషి చేశారని,అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని అన్నారు.బిజెపి ప్రభుత్వ మంత్రి అమిత్ షా,నిండు లోక్ సభలో అంబేద్కర్,ను అవమానించారని అంబేద్కర్ లేకుంటే మీకు ఆ పదవులు దక్కేవి కాదని విమర్శించారు.గ్రామంలో గల ప్రజలు తమ పిల్లల్ని మంచి చదువులు చదివించాలని,సమాజంలో చదువు చాలా ముఖ్యమని ఉన్నతంగా చదువుకుంటే వ్యక్తిగా నీకు గుర్తింపు కూడా దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు సతీష్ మాదిగ,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాముడు,మెంటే పల్లె గ్రామ మాజీ సర్పంచ్ లు దేవన్న రామకృష్ణ,బాలయ్య,మాజీ ఉప సర్పంచ్ హనుమంతు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డుకు చెందిన మరణించిన దాసరి సవరమ్మ వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి .వనపర్తి పట్టణంలో 23 వ వార్డుకు చెందిన దాసరి సవరమ్మ ఇటీవల మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్స్ నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఇర్ఫాన్ ,కార్తీక్, మన్యం, అందరూ కలిసి మరణించిన సవరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యం

**● ప్రతి ఒక్క విద్యార్థి,జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి ● ప్రవేట్ కళాశాలకు,దీటుగా ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 18:** ప్రభుత్వ జూనియర్ కాలేజీ,ప్రభుత్వ మహిళ కళాశాల,లోని పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే,గద్వాల జిల్లా కేంద్రంలోని ఎం.ఏ.ఎల్.డి.ప్రభుత్వ జూనియర్ కళాశాల కో,ఎడ్యుకేషన్ మరియు ప్రభుత్వం బాలికల కళాశాల నందు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు ఎమ్మెల్యే,కి కళాశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే తప్పకుండా నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇటీవలే వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 900,పైగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే,చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేయడం జరిగింది.ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 991 మార్కులు సాధించిన విద్యార్థిని సంధ్య,ను ఎమ్మెల్యే,చేతుల మీదుగా శాలువా కప్పు ఘనంగా సత్కరించారు. 991 మార్కులు సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే,సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్మన్,జిల్లా సీనియర్ నాయకులు జీ.వేణుగోపాల్,ఆ విద్యార్థికి 30,వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రోత్సాహకం అందజేశారు.అదే విధంగా భవిష్యత్తులో కూడా ఆ విద్యార్థి ఉన్నత చదువులకు అండగా ఉంటానని తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ నూతన సంవత్సరం విద్యార్థులకు స్వాగతం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతనంగా అపాయింట్ అయిన లెక్చరర్స్,కు ఎమ్మెల్యే,చేతుల మీదుగా సన్మానం చేశారు.కాలేజీ ఆవరణం,లోని డయాస్ షెడ్డు నిర్మాణానికి సహకరించిన కేవీఎస్ బ్యాంక్ మేనేజర్,కి ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో ఎం.ఏ.ఎల్.డి.లో డిగ్రీ కాలేజీ,ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో చదువుకున్నట్టు వారు ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయి ఐఏఎస్,ఐపీఎస్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఉన్నత స్థానాలలో ఉన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.నేను కూడా ఇదే కళాశాలలో చదువుకోవడం జరిగింది.ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కళాశాల పాఠశాలలో నుండి చదువుకొని అత్యున్నత స్థాయికి వివిధ రంగాలలో అభివృద్ధి చెందడం జరుగుతుంది. ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సమయంలో యువత యువతీ,విద్యార్థినిలు మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి అవకాశం ఉంటుంది. వ్యసనాలకు బానిస కాకుండా చెడు మార్గం,చెడు అలవాటు వెళ్లకుండా మంచిగా చదువుకోవాలి కళాశాలలో లెక్చర్లు చెప్పే ప్రతి ఒక్క విషయాన్ని శ్రద్ధగా విని పరీక్షల్లో రాయడం వల్ల ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్,వంటి ఇంకా చదువు తో,పాటు వివిధ రకాల నేషనల్ కోర్స్,చదువుకోవడం వల్ల భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించడానికి అవకాశం ఉంటుంది.భవిష్యత్తులో కూడా ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కార్పొరేటర్ కళాశాలకు దీటుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి గద్వాల ప్రాంతానికి మీ కళాశాలకు మీ, తల్లిదండ్రులకు మీ గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.కళాశాల అభివృద్ధికి నా,వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల,ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల మహిళ కళాశాల ప్రిన్సిపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సతీష్,మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి,నరహరి శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతికి అడ్మిషన్స్

**- మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి**

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 18 :** మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ నందు ఎంపికలు ఈనెల 19న గురువారం రోజు మహా ముత్తారం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని, మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ మందల రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, క్రీడా పాఠశాలలో మహా ముత్తారం మండలంలోని ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశాలలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1-09-2016 నుండి 31-08-2017 మధ్యలో జన్మించిన బాలబాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలు అడ్మిషన్ కొరకు మహా ముత్తారం, ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఉదయం 9:30 కు గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఇది క్రీడలో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా అని మాట్లాడడం జరిగింది. ఈ క్రీడా పాఠశాలలో అడ్మిషన్లు ఎంపికలలో షటిల్, రన్, మెడిసిన్ బాల్, వర్టికల్ జంప్, 800 మీటర్స్ పరుగు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ స్టాండింగ్ , బ్రాడ్ జంపు, ఎత్తు, బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామన్నారు. మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక కోఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ కొంకరా జ్యోతి మాట్లాడుతూ ఎంపికలో పాల్గొనే విద్యార్థులందరూ జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. వివరాల కొరకు 8499077089 నెంబర్ కి సంప్రదించాలన్నారు.

## ములుగు భూపాలపల్లి జిల్లాల కోఆర్డినేషన్ మీటింగ్

**- సిఆర్టిల జిల్లా అధ్యక్షుడు అజ్మీర జయపాల్ నాయక్**



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 18:** బుధవారం ఐటిడిఏ ఎటునాగారం పరిధిలోని ములుగు భూపాలపల్లి జిల్లాల కోఆర్డినేషన్ మీటింగ్ డిడి ఆధ్వర్యంలో జరిగింది. ఈ మీటింగ్ లో జిల్లాలోని అనేక సమస్యలు పెండింగ్ సమస్యల గురించి సి ఆర్టి ట్రాన్స్ఫర్స్ గురించి చర్చ కార్యక్రమ అనంతరం, భూపాలపల్లి ఏటిడిఓ క్షేత్రయ్య హెచ్డి అధికారి వ్యాగ్యానాయక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అజ్మీర జైపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి భరత్ చందు, జిల్లా కోశాధికారి బానోతు వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి మహేష్, జిల్లా సలహాదారుల హట్కర్ రాజు నాయక్,మడే నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**● ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**● అట్టహాసంగా జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ**



**అక్షర వేదం/జగిత్యాల:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులలంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవి గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అలవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, మాజీ జెడ్పీటీసీ మహేష్, బీఆర్ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

**- అధ్యక్షుడుగా సంజీవరాజు, కార్యదర్శిగా రవీందర్ రావు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ద్యావర సంజీవ రాజు (సూర్య స్టాఫ్ రిపోర్టర్), కార్యదర్శిగా మేన్నేని రవీందర్రావు (మనం స్టాఫ్ రిపోర్టర్), కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు (నినాదం), ఉపాధ్యక్షులుగా రాగం రమేష్ (నేటి కీసరి స్టాఫ్ రిపోర్టర్), పిప్పరి శ్రీనివాస్ (9 న్యూస్ ), ఉత్తమ్ మహేష్ (సూర్య), కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముద లింగారెడ్డి (పృధ్వీ న్యూస్), సంయుక్త కార్యదర్శిలుగా బెజ్జారపు అన్వేష్ (ఆంధ్రప్రభ మెట్పల్లి), దూడ జీవన్ (దిశ), ముత్తినేని శ్రీనివాస్ (ఆదాబ్ హైదరాబాద్), అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి), కార్యవర్గ సభ్యులుగా వేముల కృష్ణ కుమార్ (అన్వేషణ), చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్), మాకు రాజలింగం (నేటి కేసరి), చింత రోజా (చట్టం), బోర గళ్ళ లావణ్య (ప్రజా పక్షం), ముల్క రాజేశం (నేటి వార్త), మహమ్మద్ కిజర్ (ఆంధ్రప్రభ కోరుట్ల), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి), ఎండి ఆజం (ప్రజా తెలంగాణ), గొపడి నరేంద్ర రావు (ప్రజా సాక్షి), సిరిపురం శ్రీనివాస్ (పృద్వి న్యూస్), ఎర్రం చందన్ కుమార్ (స్టార్ నైన్ న్యూస్), అట్ల నగేష్ (ప్రజా జ్యోతి), గుగ్గిల సత్యనారాయణ (మెట్రో ఈవినింగ్), ఎస్. ప్రవీణ్ కుమార్ (నేటి ఉదయం), జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బలిజ రాజారెడ్డి (కోరుట్ల), అన్నం కిషన్ రెడ్డి (జగిత్యాల), రేణికుంట శ్రీనివాస్ (జగిత్యాల) తదితరులు ఎన్నికయ్యారు.

## అంగన్వాడి బడిబాట కార్యక్రమ ఆడంబరాలు



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 18 :** మండలంలో బుధవారం సింగంపల్లి గ్రామంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిడిపిఓ రాధిక సూపర్వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ రమాదేవి ఆధ్వర్యంలో, అన్నప్రాసన, అక్షరభ్యాసన, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లులు, గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణకు అన్యాయం జరగనివ్వం

**● బనకచర్లపై అఖిలపక్ష రివ్యూ తర్వాత బీజేపీ ఎంపీలు డీకే. అరుణ, రఘునందన్ రావు**

**అక్షర వేదం/మహబూబ్ నగర్:** ఏపి ప్రభుత్వం నిబంధనలకు వైరుద్ధంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం - సెక్రెటేరియేట్ లోని మినిస్టర్ ఉత్తమ్ కుమార్ వారి ఛాంబర్ లో తెలంగాణ అన్ని పార్టీల ఎంపీలతో సమీక్ష సమావేశం - ఈ రివ్యూలో బీజేపీ తరఫున పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు- గోదావరి-బనకచర్లపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్- ఈ ప్రాజెక్ట్ తో తెలంగాణకు ఉన్న ఇబ్బంది.. ఏంటి.., ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎలా ముందుకు వెళ్ళాలి.. ప్రాజెక్ట్ ఆపేలా కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలి.. అనే పలు అంశాలపై కీలక చర్చలు- తెలంగాణకు అన్యాయం చేసే ఏ అంశాన్ని కూడా మేము ఒప్పుకోము - ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణకు ఎలాంటి అన్యాయం జరుగుతోంది అన్న అంశాలపై ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల పక్ష ఎంపీల సమావేశంలో బీజేపీ తరపున నేను, మెదక్ ఎంపీ రఘునందన్ పాల్గుండం జరిగింది.- పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. - ఈ రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు - ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చర్చించిన విషయాలను బీజేపీ ఎంపీలుగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం- కేంద్ర జల వనరుల శాఖ మంత్రితి ఇప్పటికే మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారు కలిసి వివరించారు.- మున్ముందు తాము కూడా ఎంపీలుగా కేంద్ర మంత్రిని కలిసి తెలంగాణకు జరిగే అన్యాయాన్ని వివరిస్తాం - గోదావరి నదిలో తెలంగాణ వాటానీటి కేటాయింపుల్లో ఏంత మేర వాడుకున్నాము- గోదావరి నదిపై పూర్తికావాల్సిన ప్రాజెక్టులెన్ని.. ఎందుకు వాటిని పూర్తి చేయలేకపోయారు.- ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయి అనుమతులు తెచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వంగా మీవంతు ప్రయత్నం ఎందుకు చేయలేదు.. అనే విషయాలపై వివరాలు అడిగాము- బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలిస్తోంది



## సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిచ్చిన రెడ్డి ఐక్యవేదిక

**అక్షర వేదం/యాదాద్రి జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన రెడ్డి ఐక్యవేదిక నాయకులు. సుమన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ మేనిఫెస్టో పెట్టింది తానే దాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరం.మాట ఇచ్చి మర్చి పోయిన ముఖ్యమంత్రి మరియు రెడ్డిలని పట్టించుకోవడం లేదు అని తాను ఇచ్చిన హామీలనే నెరవేర్చమంటున్నమూ, రెడ్డి కార్పొరేషన్ వెంటనే దశ నిర్దేశకాలు చేయకుంటే మలిదశ ఉద్యమం చేపడుతామని హెచ్చరిస్తున్నామని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి అన్నారు.

# అయిజ మండల ఎంఈఓకి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య

● అయిజ మండలంలో ప్రైవేట్ స్కూల్‌లు, చేస్తున్న ఫీజుల దోపిడీపైన, బుక్స్,యూనిఫాంను అమ్మే ప్రైవేట్ స్కూల,పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 18:** బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య, అయిజ మండల,ఎం.ఈ.ఓ.ని కలిసి,వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేసిన,బీఆర్ఎస్వి జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పైన,కఠినమైన చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ. కాకతీయ పాఠశాల లో,హై స్కూల్ పర్మిషన్ లేకుండా 8,నుండి,10 వరకు స్కూలు నడుపుతున్నారూ.దాని పైన చర్యలు తీసుకోవాలి.కృష్ణవేణి స్కూల్లో టెన్త్ క్లాస్,కు సంబంధించి ఎక్కువ సెక్షన్,లు నడుపుతూ పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్నారూ.సహస్ర విద్యా నికేతన్ స్కూల్,తాండ్రపాడు,లో అనుమతి లేదని ఇంతకు ముందే,ఎంఈఓ,ప్రెస్ నోట్ ద్వారా సర్కిల్ జారీ చేయడం జరిగింది.అయినా దానినీ నిర్వహిస్తున్నారు.దాని పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి.బిజిఆర్ స్కూల్ కి,సీ.బీ.ఎస్.ఈ.పర్మిషన్ లేకుండా నడుపుతున్నారు.వాటిపైన చర్యలు తీసుకోవాలి.గతంలో కృష్ణవేణి స్కూల్లో ఫీజుల కోసం చిన్న,చిన్న,విద్యార్థులను చితకబాదిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.అయినా చర్యలు లేవు.రోడ్ల పక్కన ఉన్న స్కూల్స్ ను,మరియు అట స్థలాలు లేని స్కూల్స్ ను మరియు లెట్రిన్స్ బాత్రూమ్స్ మౌలిక సదుపాయాలు వాటి అనుమతులు రద్దు చేయాలని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాల అమ్ముకోవడం జరుగుతోంది ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేర సారాలు నడుపుతున్నారు.పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో,మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద మరియు మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25,శాతం రాయితీ ఇవ్వాలని నిబంధనలు పాటించకుండా విద్యార్థులును,మోసం చేస్తున్నారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి మండలం లోని,ఉన్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై,చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ,ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి.అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతు అడ్మిషన్లు చేస్తున్నారు.యూకేజీ కి 36,వేల నుండి 50వేలు,వరకు తీసుకోవడం జరుగుతుంది.నిబంధనలు పక్కన పెట్టి బుక్స్ యూనిఫామ్,పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.లక్షలాది రూపాయలను ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు,దానికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తూ,కనీస సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై,చర్యలు తీసుకోవాలని వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో,మాధవ్ మహేష్ రంగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భూభారతి రెవిన్యూ సదస్సులు




**అక్షర వేదం/మహా దేవపూర్, జూన్ 18 :** నేడు కుంట్లంలో జరిగిన భూభారతి సదస్సుకు హాజరైన అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), భూపాలపల్లి 125 అప్లికేషన్స్ ని స్వీకరించడం జరిగింది.ఈ నెల 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు రెండు టీమ్ లుగా టీమ్-1 తహసీల్దార్ మరియు టీమ్-2 డిప్యూటి తహసీల్దార్ నేత్రుత్వంలో, మండలం లోని 31 రెవిన్యూ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది.మొత్తం 31 రెవిన్యూ గ్రామాల నుండి 2640 అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది. ఇందులో ఎక్కువగా మిస్సింగ్ సర్వే నంబర్స్ కోసం 1034 మంది అప్లికేషన్స్ సమర్పించారు.విరాసత్ పట్టా కోసం 447, డిజిటల్ సైన్ పెండింగ్ కోసం 153, విస్తీర్ణం సవరణ కోసం 102, భూమి స్వభావం మార్పు కోసం 32, సాధాబైనామా కోసం 350, ఎలాంటి ఆధారాలు లేకుండా 350, అసైన్మెంట్ పట్టా కోసం 25, ఇతర సమస్యల కోసం 450 మంది దరఖాస్తు చేసుకున్నారు.భూభారతి సదస్సులల్లో అప్లికేషన్ పెట్టుకొని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు, ఎందుకనగా ఇది నిరంతర ప్రక్రియ కావునసోమవారం నుండి (22.06.2025) సంబంధిత ఆధారాలతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి అప్లికేషన్ పెట్టుకోవచ్చు.

# స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులతో సమావేశం

● మండల విద్యాశాఖ అధికారి మందల రవీందర్ రెడ్డి



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 18 :** మండల కేంద్రంలో మండలంలో ఉన్నపాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎమ్ ఈ ఓ మందల రవీందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఎమ్ ఆర్ సి మహాముత్తారం నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని సమయపాలన పాటించాలని అన్ని రకాల రికార్డ్స్ నిర్వహించాలని పాఠశాలలో మంచి పరిశుభ్రతమైన వాతావరణం పిల్లలకు కల్పించాలని తెలిపారు. ఆ తరువాత అకాడమిక్ క్యాలెండర్ గురించి వివరంగా వివరిస్తూ ప్రతి నెలలో ఏ యాక్టివిటీస్ చేయాలో వివరించారు. పాఠశాలకు ఏమైనా సమస్య ఉంటే తప్పకుండా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మహా ముత్తారం మండలంలో సుమారు 250 కొత్త విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లో చేరడం జరిగిందని ఇది మీ అందరి వలనే సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులను మెచ్చుకున్నారు.ఇంకా మహా ముత్తారం మండలంలో బడిబాట కార్యక్రమం ఈనెల చివరి వరకు కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు మండలంలోని అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ తనిఖీ చేసిన సిపి

● ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్18:** ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరును అడిగి తెలుసు కున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ల లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశిం చారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచిం చారు. రాత్రి వేళల్లో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుం దనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకా నికి తగ్గాటు గానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ దశరథ్‌కి వినతి

- అందజేత పిడిఎస్యు ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల వ్యాపారం,పి.డి.ఎస్.యూ.



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 18:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్,కి పి.డి.ఎస్యు, ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత.పీ.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు హాలిం.పాష మాట్లాడుతూ గద్వాల మునిసిపాలిటీ కేంద్రంలో ప్రైవేటు విద్యా సంస్థలు బుక్స్,బ్యాగులు యూనిఫామ్, అక్రమంగా విక్రయాలు చేపట్టారు.విద్యా వ్యాపారం అరికట్టాలని దానితో పాటు ఎటువంటి ట్రేడింగ్,లైసెన్స్ లేకుండా షట్టర్ లో,స్కూళ్లను నిర్వహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా,అధిక రేట్లకు నోటు పుస్తకాలు అందిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకుని స్కూళ్లను వెంటనే సీజ్ చేయాలనీ మున్సిపల్ కమిషనర్,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రైవేట్ విద్యా సంస్థలు,ట్రేడింగ్ లైసెన్స్,లేకుండా ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టాను సారంగా బుక్స్ యూనిఫామ్ బ్యాగ్స్ స్టేషనరీ సామాన్లని బయట సెంటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు.వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యూ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పీ.డి.ఎస్.యూ.జిల్లా అధ్యక్షులు హాలిం పాష,నవీద్ ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## నూతన డిఎస్‌పి స్వాగతం తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**అక్షర వేదం/కాటారం, జూన్ 18 :** బుధవారం కాటారం సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, వారితో పాటు నాయకుడు, పర్ష వేణి సమ్మయ్య,యువజన కాంగ్రెస్ నాయకులుమారుపాక రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## వానకాలం రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 18:** జూన్ 18, 2025 నాటికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 282 గ్రామాల నుంచి 1,24,397 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 143,99,06,145 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 114,50,67,074 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్18:** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 5వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు శంకర్, వెంకటేష్ ల తండ్రి కనుకయ్య అకాల మరణం చెందారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కనుకయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గోన్నారు.

## మంథని మున్సిపల్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు



అక్షరవేదం/మంథని:జూన్18: జూన్ 19,20 గురు,శుక్రవారాల్లో రెండు రోజుల పాటు మంథని రెవెన్యూ గ్రామానికి సంబందించి భూ భారతి రెవెన్యూ సదస్సులు మంథని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9:30గం''ల నుండి సాయంత్రం 4:00గం''ల వరకు నిర్వహించ బడును. కావున మంథని గ్రామ రైతుల భూ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ లు పెట్టుకోగలరని మంథని తహసీల్దార్ కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేసారు.

## పచ్చని చెట్లను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది



అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 18: జోగులాంబ గద్వాల జిల్లాలో పచ్చని చెట్లను పెంచడం వల్ల ఆక్సిజన్ ఇచ్చే చెట్లను తొలగించడం, చాలా బాధాక రం సుమారు 10,నుండి15 సంవత్సరాలు పెంచిన చెట్లను కేవలం వైర్లకు టచ్ అవుతున్నాయి అని చెప్పి కొమ్మలను తొలగించకుండా ఏకంగా చెట్లనే తొలగిస్తున్నారు. గద్వాల పట్టణ విద్యుత్ సిబ్బందిపై,తగు చర్యలు తీసుకోవాలని వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గద్వాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.ఒక్క చెట్టుకు బదులుగా 10,చెట్లని పెంచాలని ప్రజలతో చెట్ల ప్రేమికులు కోరుచున్నారు.గద్వాల పట్టణాన్ని సస్య శ్యామలంగా చేయాలని ప్రభుత్వ అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని గద్వాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రియుడి మోజులో భార్య..

### కుప్పకూలిన భర్త..! షూటింగ్ ప్రారంభం



అక్షరవేదం/గోదావరిఖని: జూన్18: గోదావరిఖని లో కరోనా క్రియేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం అమేజింగ్ స్టార్ అశోక్ వేముల నిర్మిస్తున్న ప్రియుడి మోజులో భార్య కుప్ప కూలిన భర్త అనే సామాజిక గేయం చిత్రకరిస్తున్నారు. సమాజంలో జరుగు తున్న వంటి కొన్ని సంఘటనలు వేముల అశోక్ కళ్ళకి కట్టిన ట్టుగా చూపిద్దామని చేస్తున్న ప్రయత్నం దీంట్లో భాగస్వాములైన గోదావరిఖని గోల్డ్ గుర్రం శ్రీనివాస్ దంపతులు దీనికి ముఖ్య అతిథిలుగా విచ్చి వారి చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభిం చారు. వేముల అశోక్, మానస, అంగడి రమేష్ ముఖ్య పాత్రధా రులుగా కెమెరామెన్ శివ, విజయ్ నగనూరి దర్శకత్వంలో ప్రొడక్షన్ మేనేజర్ కోల్లూరి ప్రసాద్, హీరోయిన్ కాస్టింగ్ ఎస్ ఎస్ క్యాస్టింగ్ క్లబ్ శ్రీను శ్రీకాకుళం, మేకప్ ఆర్టిస్ట్ టి అంజి బాబు, మేకప్ అసిస్టెంట్ లక్ష్మణ్, దామెర రాజేష్, లింగన్న, అనిల్, జ్ఞాని, ఫిరోజ్, సహదేవ్‌లు ఈ చిత్రీకరణలో పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం నేతల అరెస్టును ఖండించిన ప్రజా ఫ్రంట్

అక్షర వేదం/గద్వాల జూన్ 18: జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం నాయకులు గడ్డం లక్ష్మన్ (రాష్ట్ర అధ్యక్షుడు), నారాయణరావు (ప్రధాన కార్యదర్శి), ఎండీ సుభాన్ (ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు), జక్కా బాలయ్య (ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి), వెంకటేశ్‌లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లి చౌరస్తాలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. వారిని ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ, పెద్ద ధన్వాడలో ఏర్పాటు చేయనున్న ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులకు మద్దతుగా ఈ అరెస్టులు జరగడం గానీ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. ఈ అరెస్టులను ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు మరియు మేధావులు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రామగుండం 2 ఏరియాలో నూతనంగా డిజిఎమ్ (పర్సనల్)గా బాధ్యతలు



అక్షర వేదం/గోదావరిఖని, రామ గుండం : జూన్ 18 : అరవిందరావ్ ని , ఎఐటియుసి నాయకులు మ ర్యాదపూర్వకంగా కలిసారు. ఎఐ టియుసి ప్రతినిధి బృందం వారు సింగరేణిలో కార్మికు లు ఎదుర్కొం టున్న సమస్యలను వినిపించారు. ముఖ్యంగా కార్మికుల సంక్షేమం, మౌలిక సదుపాయాల లోపం, కార్మికుల పెండింగ్ సమస్యలు అంశాలపై డి జి ఎమ్ దృష్టికి తీసుకెళ్లా రు. డిజిఎమ్ మరియు ఎఐటియుసి, నాయకత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ, పారదర్శకతతో సహకార ధోరణిలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కార్మిక సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ క్రమంలో కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఆర్ జి 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, సహాయ కార్యదర్శులు బి.శ్యాం సన్, గంధం సాంబశివరావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నా రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రవికుమార్, పిట్ సెక్రటరీ లు బొంత రాజు, లచ్చన్న, నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు

**• ఉద్యమకారులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి : జస్టిస్ చంద్రకుమార్**



అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 18: ప్రజాస్వామ్య తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయాలిపాశం యాదగిరి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలని, ఉద్యమ కారులు, నిరుద్యోగులతో చెలగాటం నిప్పుతో చెలగాటం ఆడినట్లు అవుతుం దని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.న్యాయవాది సామాజిక తెలంగాణ ఫ్రంట్ అధ్యక్షులు వెన్నపూజ పరుషరాజు స్వాగత వచనాలు పలుకగా వివిధ సంఘాల నాయకులు బత్తుల సిద్ధేశ్వర్లు, పసునూరి రవీందర్, మన్నారం నాగరాజు, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, అంబు రాథోడ్, బుల్లెట్ వెంకన్న, రఫీ, డాక్టర్ చీమ శ్రీనివాస్, గోధుముల కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, సోహర బేగం, కోలా జనార్ధన్ గౌడ్, రామగిరి ప్రకాష్, సింగా రపు అరుణ, కొంగర నరహరి, పోత సునీత, మందల వరలక్ష్మి, దురిశెట్టి వెంకటలక్ష్మి, తాటికొండ సద్గుణ, సాదం రాజన్న, సుజ్జి, సాయిరాం, కేడెల ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు గడువు లోగా పూర్తి చేయాలి

**• అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు • మానేరు వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్**

అక్షర వేదం/పెద్దపల్లి: జూన్18: నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి..



అక్షరవేదం/గోదావరిఖని: జూన్18: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జడ్పీహెచ్ఎస్ (బాలికలు) అశోక్ నగర్ గోదావరిఖని లోని పాఠశాలను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడిస్), రామగుండం కమిషనర్ అరుణశ్రీ సందర్శించి విద్యార్థులకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చేరి నైపుణ్య విద్య అందుకోనిజీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిచెన్ గార్డెన్ కోసం నిర్మాణం ఎర్రమట్టిని పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జింక మల్లేష్, ఎపిసి చైర్ పర్సన్ పూరేళ్ల లలిత, సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, శాస్త్రి, అరుంధతి, సంపత్ రావు, ఫిజికల్ డైరెక్టర్ కనుకుంట్ల లక్ష్మణ్, శ్రీనివాస్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుదాం..!



అక్షరవేదం/గోదావరిఖని: జూన్18: వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం నగరంలోని మినీ ట్యాంక్ బండ్ చెరువుగా గుర్తించిన మల్కాపూర్ చెరువును రామగుండం నగర పాలక సంస్థ అద్వర్యంలో శుద్ధి చేశారు. అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది, స్వశక్తి మహిళలు కలసి చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. యంత్రాల సహాయంతో పూడిక తొలగించే పని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టి ఎం సి మౌనిక ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సి ఓ లు, ఆర్ పిలు, స్వశక్తి మహిళలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లోనూ రెచ్చిపోతున్న చైన్ స్నాచర్స్



అక్షర వేదం/మంథని:జూన్18: మంథని మండలం గద్దలపల్లి ధర్మారం కందుకూరి లక్ష్మిభాయ్ 65 సం''లు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బుధవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు మొహానికి మూసుకు వేసుకొని వృద్ధురాలి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారపు గొలుసును మేడపై కాలు వేసి ఎత్తుకెళ్లడం జరిగింది.కొన్నేళ్ల క్రితం ఆమె భర్త,కుమారుడు మరణించారు.ఆ బాధితురాలు మిసిన్ కుడుతూ,కూతురుతో కలిసి జీవనం సాగిస్తుంది.దొంగతనం జరిగిన సందర్భంలో బాధితురాలీ కూతురు బంధువుల ఇంటికి వెళ్లిందని సమాచారం.ఘటన స్థలాన్ని మంథని పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. పోలీసులు రాత్రి సమయంలో నిగా కరువైందని,గ్రామాల్లో పట్టణాల్లో బెల్ట్ షాపులు ఎక్కువ అయ్యాయని మధ్యము గ్రామాల్లో విచ్చలవిడిగా రాత్రి,పగలు తేడా లేకుండా లభ్యమవడంతో తాగిన మైకంతో మందుబాబులు ఇలా అసాంఘిక కార్యకలాపాలకు దుశ్చర్యలకు ఒడిగడుతున్నారని ప్రజలు భావిస్తున్నారు.పోలీస్ సిబ్బంది వాహనాలు,బైక్ లపై సైరన్ చేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించేవారు.పోలీస్ వాహనాలను చూసి చట్ట వ్యతిరేక చర్యలు చేసే వ్యక్తులు భయపడి జంకె వారు.కానీ ఇప్పుడు అలాంటి పోలీసుల చర్యలు కరువై రోడ్లమీదనే జనవాస ప్రదేశాల్లోనే మందు సేవిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమాచారం..

## అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం

**• కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్**



అక్షర వేదం/మహబూబాబాద్ జూన్ 18: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మహబూబాబాద్ పట్టణం,మహబూబాబాద్ మండలల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా, కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 107మంది లబ్దిదారులకు రూ.1,082,412రూ, విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మరో 69 మంది లబ్ధిదారులకు రూ. 21,17,00 రూ, విలువైన సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగు తాయని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం.పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం కావాలి. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి. మండల అధికారులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు,స్థానిక మాజీ ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారు లు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు..